ఆంధ్రజ్యోతి
సంగారెడ్డి - మెదక్
మంగళవారం 15 అక్టోబరు 2024 5



జాతకం మారిపోయింది

బతుకు భారమై.. ఉపాధి కరువై.. చిలక జ్యోతిష్యుల దుర్భర పరిస్థితి

ఊరందరి భవిష్యత్తు చెప్పే చిలక జ్యోతిష్యుల జీవనం అగమ్యగోచరంగా మారింది. మారుతున్న కాలానికి అనుగుణంగా మారలేక.. బతుకు రేసులో వెనుకబడిపోయారు. అరచేతిలోని స్మార్ట్‌ఫోన్‌లోనే ప్రపంచమంతా ఇమిడిపోయిన యుగంలో చిలక పంచాంగానికి ఆదరణ లేక ఉపాధి కోల్పోయారు. ఇది చాలదన్నట్టు చిలుకను బంధిస్తే కేసులు..! దీంతో, పొట్టకూటి కోసం చేయి చాచాల్సి వస్తున్నది.

7

అటవీ శాఖలో పుష్పరాజ్‌లు

- మహారాష్ట్ర కట్టె కోత మిల్లులో తెలంగాణ పర్మిట్లు!
- ఆ రాష్ట్ర విజిలెన్స్ తనిఖీల్లో బయటపడ్డ వైనం
- మెదక్, సంగారెడ్డి జిల్లాల పర్మిట్లు పక్కదారి
- కలప స్మగ్లర్లతో కొందరు సిబ్బంది కుమ్మక్కు
- ధూలే ప్రాంతం నుంచి విలువైన కలప స్మగ్లింగ్



మెదక్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా అటవీ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. మహారాష్ట్ర నుంచి అక్రమంగా అరుదైన జాతి కలప దుంగలను తరలించేందుకు ఇక్కడి సిబ్బంది కొందరు అండగా నిలుస్తున్నారు. సిబ్బంది, స్మగ్లర్లు కుమ్మక్కవ్వడంతో మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రైతులు, కలప మిల్లులకు జారీ చేసే పర్మిట్లు పక్కదారి పడుతున్నాయి. మహారాష్ట్ర అటవీశాఖ విజిలెన్స్ అధికారులు అక్కడి కలప మిల్లుల్లో జరిపిన తనిఖీల్లో ఈ వ్యవహారం వెలుగుచూసింది. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ సరిహద్దులోని ధూలే అనే ప్రాంతంలోని ఓ కలప మిల్లులో అకేషియా, కటేచూ, సండ్ర జాతుల కలప దుంగల డంపును గుర్తించారు. అక్కడే మెదక్, సంగారెడ్డి జిల్లాల అటవీ శాఖ అధికారుల సంతకాలతో ఉన్న పర్మిట్లు బయటపడ్డాయి.

మిగతా 8వ పేజీలో..

బస్సులు కిటకిట..

స్పెషల్ బాదుడుతో బావురు!

7

మెదక్ బస్టాండ్‌లో బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు



ఏండ్లు తిరిగినా.. ఏం ఫాయిదా!



ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి నిర్వహిస్తున్నామని ఉన్నతాధికారులు చెప్తున్నా వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించినా కిందిస్థాయి సిబ్బంది స్పందించడం లేదు. మండలంలో అధికారులు పట్టించుకోవడం లేదనే కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో వస్తే.. ఇక్కడా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. వ్యయప్రయాసలకోర్చి పలుమార్లు తిరిగినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నట్లు పలువురు అర్జీదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మెదక్, సంగారెడ్డి కలెక్టరేట్లలో నిర్వహించిన 'ప్రజావాణి'లో భూసమస్యలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు, ఉపాధి కోసం పలువురు అర్జీలు అందజేశారు. మెదక్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్, సంగారెడ్డిలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

-మెదక్/సంగారెడ్డి రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)

సంగారెడ్డి మండలం కొత్లాపూర్‌కు చెందిన రాజయ్యకు సర్వే నంబర్ 200-ఇ లో 10 గుంటల భూమి ఉంది. రికార్డుల ఆధునీకరణ సమయంలో కొత్త పాస్‌బుక్‌లో కేవలం ఒక గుంట మాత్రమే ఉన్నట్టు నమోదైంది. మిగిలిన భూమిని తన పేరిట రికార్డుల్లో ఎక్కించాలని రెండేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోలేదు. కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే సమస్య తీరుతుందనే నమ్మకంతో ఇప్పటికి నాలుగుసార్లు వచ్చారు. వృద్ధాప్యం, అనారోగ్యంతో శరీరం సహకరించక రూ. 500లకు ఆటో కిరాయికి మాట్లాడుకుని సోమవారం మరోసారి అర్జీ ఇచ్చేందుకు వచ్చారు. 'ఎన్నిసార్లు తిరిగినా.. ఎవరిని కలిసినా చూస్తాం.. చేస్తాం.. అంటున్నారే తప్ప సమస్య పరిష్కరించడం లేదు' అని ఆయన వాపోయారు.

నారాయణఖేడ్ డివిజన్ సిర్గాపూర్ మండలం ఉజలంపాడ్ గ్రామానికి చెందిన వీరారెడ్డికి పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వ భూమి.. సర్వే నంబర్ 312-అ 13.14 ఎకరాలు, 312-ఆ 2.27 ఎకరాలు, 313 14.38 ఎకరాలు, 314-అ 0.20 గుంటలు ఉన్నది. ఈ భూమిని కొందరు ఆక్రమించి.. తప్పుడు పత్రాలతో తమ పేరిట మార్చుకున్నారు. ఇదేమిటని అడిగితే దౌర్జన్యం చేస్తున్నారు. విచారణ చేసి న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ఐదేళ్లుగా తిరిగినా పట్టించుకోలేదు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో చెప్పుకుంటే సమస్య తీరుతుందని.. ఆరు నెలలుగా ప్రతీ సోమవారం వస్తున్నారు. ఎంతో నమ్మకంతో వస్తే 'మీ సమస్య ఇక్కడ పరిష్కారం కాదు.. కోర్టులో కేసు వేసుకోవాలి' అని అధికారులు చేతులెత్తేస్తున్నారని ఆయన వాపోయారు. దాదాపు 120 కిలోమీటర్ల నుంచి.. రూ.350 వెచ్చించి సంగారెడ్డికి వస్తున్నా.. వ్యయప్రయాసలు వృథా తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు



జిల్లాస్థాయి 'ప్రజావాణి'లోనూ సమస్యలకు దొరకని పరిష్కారం

మండలాల్లో అధికారులు పట్టించుకోక కలెక్టరేట్‌కు..

ఇక్కడ ఉన్నతాధికారులదీ అదే దాటవేత ధోరణి

చెప్పులరగడమే తప్ప సమస్యలు తీరడం లేదంటున్న బాధితులు



మెదక్ కలెక్టరేట్‌లో అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మూడోసారి దరఖాస్తు చేస్తున్నా



నాకు 3.5 ఎకరాల పొలాన్ని కొందరు అన్యాయంగా ఆక్రమించుకున్నారు. పాత పాసుబుక్కు ప్రకారం ధరణిలో నమోదు చేసి కొత్త బుక్కు ఇవ్వాలని అర్జీ పెట్టుకున్నా. నా పొలాన్ని ఆక్రమించుకున్న వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు నుంచి కాగితాలు తెప్పించుకోవాలని ఇంతకుముందు రెండుసార్లు అర్జీ పెట్టుకున్నా.

-గాండ్ల దుర్గయ్య, రాజిపేట, కౌడిపల్లి మండలం

ఫిట్స్ వ్యాధితో బాధ పడుతున్నా.. పాసుబుక్కు ఇప్పించండి..



-క్యాడం లక్ష్మణ్, దేవులపల్లి, కౌడిపల్లి మండలం

నాకు తరచూ ఫిట్స్ వస్తూ ఉంటాయి. గ్రామంలో 2.10 ఎకరాల భూమి ఉంది. పనిమీద మండలానికి వస్తే ఫిట్స్ వచ్చి పడిపోయి పట్టాదార్ పాసుబుక్కు పోగొట్టుకున్నా. తహసీల్దార్ ఆఫీసు చుట్టూ తిరిగినా పట్టించుకోవడంతో కలెక్టరేట్‌కు వచ్చినా. ఇక్కడ పనికాకపోతే ఎక్కడికి వెళ్లాలో కూడా తెలియదు.

ప్రజావాణి.. మాకిదే పని

ప్రజా సమస్యలు ఆలకించేందుకు ఉద్దేశించిన ప్రజావాణి.. కొందరు అధికారులకు టైంపాస్ వ్యవహారంగా మారింది. మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కొందరు జిల్లా అధికారులు ఇలా ఫోన్‌లో నిమగ్నమయ్యారు.

-మెదక్ అర్బన్



పేరుకే పిల్లల పార్కు.. పట్టించుకునే వారేరీ?

- నర్సాపూర్‌లో నామమాత్రంగా చిల్డ్రన్ పార్కు
- పంచాయతీ హయాంలో ఏర్పాటు
- బల్దియా, మండలపరిషత్ నిర్లక్ష్యం.. నిర్వహణ గాలికి
- అధికారుల తీరుపై స్థానికుల అసంతృప్తి



8

డీఎస్సీ అభ్యర్థులకు నేడు కౌన్సెలింగ్

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : డీఎస్సీ-2024లో ఎంపికై నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థులకు ఈ నెల 15న సంగారెడ్డిలోని జడ్పీ హాల్‌లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు డీఈవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 1:1 నిష్పత్తిలో ఎంపికైన స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండిట్స్, పీఈటీ, ఎస్జీటీ టీచర్లందరూ ఉదయం 9 గంటల వరకు హాజరు కావాలని సూచించారు. కౌన్సెలింగ్ ద్వారా పాఠశాలలకు కేటాయింపులు చేస్తామని తెలిపారు.

భారీ వర్షం..

7

- పుల్‌కల్ మండలంలో ఏకధాటిగా గంటపాటు వాన
- శివంపేట గ్రామంలో నేలకొరిగిన వరి పంట
- కొల్చారం మండలంలో పలు గ్రామాల్లో తడిసిన ధాన్యం
- బీబీపేటలో పిడుగుపాటుతో యువకుడి మృతి



రూ. వెయ్యి కోట్లతో

అందోలును అభివృద్ధి చేస్తా

- కార్యకర్తల కష్టంతోనే ఈ గుర్తింపు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

పుల్‌కల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): వెయ్యి కోట్ల రూపాయలతో అందోలు అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. దసరా వేడుకలను పురస్కరించుకుని చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరత్ అధ్యక్షతన జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బోరంచ ఎత్తిపోతలు మొదలుకుని..రాయికోడ్ చౌరస్తా వద్ద ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాం నిర్మిస్తున్నామన్నారు. చిలప్‌చెడ్ మండలం అజ్జమర్రి మీదుగా నర్సాపూర్ నియోజకవర్గానికి రోడ్డు కనెక్టివిటీ కోసం మంజీర నదిపై వంతెన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.125 కోట్లతో బస్వాపూర్ గ్రామ శివారులో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి భూమి పూజ చేస్తామన్నారు. జోగిపేటలో నర్సింగ్ కళాశాల, 150 పడకల ఆసుపత్రి నిర్మాణం, సింగూరు కాలువ సిమెంటు లైనింగ్, సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూలో సైన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నామని మంత్రి వెల్లడించారు. గెలుపొందినప్పటి నుంచి గ్రామాలను సందర్శించ లేదని నాయకులు, కార్యకర్తలు ఎదురు చూస్తున్నారని అన్నారు. త్వరలో గ్రామాల్లో పర్యటించి ప్రగతిని పరుగులు పెట్టిస్తానని స్పష్టం చేశారు. అన్ని వర్గాలకు సరైన గుర్తింపు రావాలంటే కుల గణనతోనే సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇది మాల, మాదిగల పంచాయతీ కాదని, కులాల్లో ఉన్న వెనుకబాటు తనాన్ని గుర్తించి, జనాభా ప్రతిపాదికన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, ఆ కులాలను గణన చేపట్టి సాంస్కృతిక పరంగా బేరీజు వేసి న్యాయం చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో అనేక హామీలు ఇచ్చామని, వాటిని అంచలంచెలుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మరో మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని, అన్ని పదవుల్లో కాంగ్రెస్ గెలుపొందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నానని, నియోజకవర్గంలో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తల కష్టంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యకర్తలను విస్మరిస్తే మనుగడ ఉండదని.. వారి కష్టంతోనే ఈ గుర్తింపు వచ్చిందని తెలిపారు. మండలాల వారీగా కార్యకర్తలను వేదికపైకి పిలవగా వారందరికీ కరచాలనం చేసి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, నాయకులు సురేందర్‌గౌడ్, పట్లోళ్ల సంగమేశ్వర్, మల్లారెడ్డి, రాములు, గోవర్ధన్, లక్ష్మారెడ్డి, ఈశ్వర్‌గౌడ్, గుండన్నోల్ల శ్రీనివాస్‌రెడ్డి, వర్కల రమేశ్, రామాగౌడ్, కైసర్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో శానిటేషన్ చేయాలి

- రెండు రోజుల్లో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు
- గ్రామ సభల ద్వారా అర్హుల గుర్తింపు
- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవుల తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ గురుకులాలు పునః ప్రారంభమవుతున్నందున శానిటేషన్‌పై చర్యలు చేపట్టాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పలు శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి ఫైల్ ఈ ఆఫీస్ విధానం ద్వారానే రావాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రెండు రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పంచాయతీల్లో గ్రామ సభల నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. నియోజవర్గానికి 3500 ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జమ్మిచెట్టు, దుర్గాదేవికి పూజలు చేస్తున్న హరీశ్‌రావు, క్రాంతికిరణ్ తదితరులు

అలయ్‌బలయ్‌తో ఆత్మీయత

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

జోగిపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అలయ్‌బలయ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆత్మీయత పెరుగుతుందని, సోదరభావం పెంపొందుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోలు పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో సోమవారం అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఐదేళ్లుగా క్రాంతికిరణ్ దసరా తర్వాత అలయ్‌బలయ్‌ని నిర్వహించడం అభినందనీయమన్నారు. శాసనమండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ హైదరాబాద్‌లో బండారు దత్తాత్రేయ, ఉమ్మడి మెదక్ జిల్లాలో క్రాంతికిరణ్ అలయ్ బలయ్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ గెలిచినప్పుడే కాకుండా ప్రతీసారి ప్రజలతో ఉండాలన్న ఆకాంక్షతో... తాను విజయం సాధించకున్నా... ఆనవాయితీ ప్రకారం ఈయేడు కూడా కుల, మతాలకు అతీతంగా అలయ్‌బలయ్‌ని నిర్వహిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాల్‌కిషన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

సిద్దిపేట క్రైం, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి) : అతి వేగంతో బైక్‌ను నడిపి రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడితో పాటు రోడ్డు దాటుతున్న లారీ క్లీనర్ సహా ఇద్దరూ మృతిచెందిన సంఘటన సిద్దిపేట పట్టణ శివారులో సోమవారం చోటుచేసుకున్నది. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామానికి చెందిన ముడికె మల్లేశం(32) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. దసరా సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన అతడు మిట్టపల్లిలోని స్నేహితుల వద్దకు వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి ప్రయాణమయ్యాడు. సిద్దిపేట పట్టణ శివారు కరీంనగర్ బైపాస్ రోడ్డులో తమిళనాడు హోటల్ వద్ద రోడ్డు పక్కన లారీని ఆపి హోటల్‌లో టీ తాగి తిరిగి లారీ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న బీదర్‌కు చెందిన లారీ క్లీనర్ రసూల్‌ఖాన్‌ను ద్విచక్ర వాహనంపై వేగంగా వెళుతున్న మల్లేశం ఢీకొట్టాడు. రసూల్‌ఖాన్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో తీవ్ర గాయలైన మల్లేశంను స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న అతడి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఘటనలో మరో వ్యక్తి గణేష్ సైతం గాయపడ్డాడు. ఘటనపై మృతుడు రసూల్‌ఖాన్ అన్న అంజద్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న యువకుడి అరెస్టు

వెల్దుర్తి, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి) : పొలంలో గంజాయి మొక్కలు పెంచుతన్న యువకుడిపై రామాయంపేట ఎక్సైజ్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. రామాయంపేట ఎక్సైజ్ సీఐ రాణి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన భూపాల్(25) తండా సమీపంలో ఉన్న తన పొలం వద్ద గంజాయి మొక్కలు పెంచుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌ఐ విజయ్‌సిద్ధార్థ్, సిబ్బందితో కలిసి దాడి చేశాడు. 12 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు యువకుడిని వెల్దుర్తి తహసీల్దార్ కృష్ణ ఎదుట బైండోవర్ చేశారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

వట్‌పల్లి, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి) : పిడుగు పడి ఎద్దు మృతి చెందిన ఘటన వట్‌పల్లి మండల పరిధిలో సోమవారం చోటుచేసుకున్నది. మరువెల్లి గ్రామానికి చెందిన చింతలగట్టు సంగన్న తన పశువులు పశుగ్రాసం కోసం పంట చేనుల వద్దకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం కురియగా, ఎద్దుపై పిడుగు పడటంతో అక్కడిక్కడే మృతి చెందింది. దీని విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
పెవిలియన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 1.15,6.30
శ్వప్న ఎ/సి - కాటెదాన్ 11.15,6.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.25,5.20
టివోలి - సికింద్రాబాద్ 1.50,10.40
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 1.45,9.30
షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30

SUPER HIT నేడే చూడండి

DUSSEHRA BLOCKBUSTER



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,4.30,7.40,10.50
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,4.40,7.50,10.50
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 11.30,2.30,6.30,9.30
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,4.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,1.00,7.30,10.30
పెవిలియన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.30,6.30
టివోలి - సికింద్రాబాద్ 1.20,4.40,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
శ్వప్న - కాటెదాన్ 11.00,6.00
షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



CITADEL CREATIONS THRU PARAMJYOTHI FILMS

SUPER HIT నేడే చూడండి




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.15,9.15

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.20,7.40
వెక్లిప్ సత్య - కవాడిగూడ 11.00,2.30,6.00,9.30
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.35,12.55,3.55,7.35,10.15
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,12.30,7.30,10.50
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30

రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
శ్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.00,2.15,6.00,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెక్లిప్ సత్య - కవాడిగూడ 3.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.30pm
ఎం.పి మాల్ - కాచిగూడ 3.10pm
సుధా - శాలిబండ 11.00pm

ఈ నెల 18న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00 am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 ఎంఎం - కూకట్‌పల్లి 8.00 am

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ 70 - మూసాపేట్
విజయలక్ష్మి 70ఎంఎం - ఎల్.బి.నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
వెక్లిప్ సత్య - కవాడిగూడ
సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఆశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
మంజీరామాల్ - కూకట్‌పల్లి
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
మంత్రామాల్ - అత్తాపూర్
మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట
సుధా - శాలిబండ
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
బకావ్ - హైటెక్‌సిటీ
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
స్ట్రైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ - ఎర్రమంజిల్
ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం
టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్
సినీ ప్లానెట్ - కొంపల్లి
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ రాధిక - కాప్రా
షా షహెన్‌షా - చింతల్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
లక్ష్మీకళ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జె.పి.సినిమాస్ - చందానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ
సినిమాస్ - బాలానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



SACHIN CINEMAS LLP THRU NTR CINEMAS 9030161717

ఈనెల 18న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS 9030161717



ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am
సినిమాస్ - బాలానగర్ 1.10pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.35pm
సినిమాస్ - చందానగర్ 10.20am
వెక్లిప్ సత్య - కావాడిగూడ 9.45pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.25pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
ఎస్2 - వరంగల్
గీతా - నిజామాబాద్
GHR కాంప్లెక్స్ - కోదాడ
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీదేవి - హన్మకొండ
వెంకట్‌మాల్ - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్
పివిఎస్ 70 - నల్గొండ
తిరుమల - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట్

BGM STUDIO RELEASE

క్రైం కార్నర్

చెరువులో పడి వ్యక్తి మృతి


రాములు (ఫైల్)

వర్గల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) :ప్రమాద వశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం వర్గల్ మండలం తునికి మక్తా గ్రామంలో వెలుగు చూసింది. గౌరారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుండు రాములు (58) ఆదివారం ఒకరి దశదిన కార్యక్రమం హాజరై సాయంత్రం గ్రామ శివారులోని అంసోనీ చెరువు కుంటకి స్నానం చేయడానికి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం ఆ చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా రాములు మృతదేహం లభించింది. మృతుడి కొడుకు మహేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చేపల వేటకు వెళ్లి..

దుబ్బాక, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): చేపల వేటకు వెళ్లిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు. వివరాల్లోకి వెళ్తే దుబ్బాకకు చెందిన పెంటం నర్సింహులు, సుమలత దంపతుల పెద్దకుమారుడు రమేష్(35) చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఏదుల్లా చెరువులోకి చేపల వేటకని వెళ్లిన రమేష్ ఎంతకీ ఇంటికి తిరిగిరాలేదు. దీంతో అతడి భార్య రూప దుబ్బాక పోలీసులను ఆశ్రయించారు. సోమవారం చెరువు వద్దకి వెళ్లి చూడగా నీటిపై శవం తేలి కనిపించింది. మృతుడి కాలుకు వల చుట్టుకుని ఉండడంతో ప్రమాదశవాత్తు నీట మునిగి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మురికి కాలువలో పడి..

దుబ్బాక, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): మురికికాలువలో పడి వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే దుబ్బాక మున్సిపాలిటీ లచ్చపేట వార్డుకు చెందిన పూజశంకర్ ఆదివారం తన సమీప బంధువు ఇంటికని సైకిల్‌పై బయలుదేరాడు. మార్గమధ్యలో దుబ్బాక టీటీడీ కల్యాణ మండపం సమీపంలోని మురికి కాలువ వద్ద అతడు మూత్ర విసర్జన చేస్తుండగా, అదుపుతప్పి కాలువలో పడిఊపిరాడక మృతిచెందాడు. సోమవారం ఉదయం కొంతమంది అటుగా వెళ్తుండగా శంకర్ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకుని వారు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుడి భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ గంగరాజు తెలిపారు.

పాముకాటుతో మహిళ..

శివ్వంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన దంతాన్‌పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గేడి జ్యోతి (28) పశువులకు మేత వేసేందుకు ఇంటిదగ్గర గడ్డి తీస్తున్న క్రమంలో పాముకాటుకు గురైంది. వెంటనే కుటుంబీకులు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి నలుగురు కూతుర్లు ఉన్నారు. 60 రోజుల ఆడ శిశువు తల్లిపాల కోసం ఏడ్వడం చూపరులను కలచివేసింది.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య


మల్లికార్జున్

శివ్వంపేట, అక్టోబరు 14 :(ఆంధ్రజ్యోతి) ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ తగాదాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పిల్లుట్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన లేంకెల మల్లికార్జున్ (42) ఈ నెల 12న మద్యం మత్తులో భోజనం విషయంలో భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కుటుంబీకులు గతం లాగే బంధువుల దగ్గరికి వెళ్లవచ్చునని భావించారు. కాగా సోమవారం స్థానిక పెద్ద చెరువులో శవమై తేలాడు. మృతుడి భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హత్నూర, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే ఆ గ్రామానికి చెందిన మహమ్మద్ షఫీ (47) సోమవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని ఎర్రకుంటలో దూకి చనిపోతున్నానని స్థానికంగా చెప్పి వెళ్లాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న కుటుంబీకులకు, పలువురు గ్రామస్థులు అక్కడకు చేరుకుని కుంటలో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతోపాటు తన వాటా రావాల్సిన భూమి పంచి ఇవ్వడం లేదన్న కారణంతో చనిపోతున్నట్లు అతడు తెలిపినట్లు సమాచారం. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ సుభాష్‌ను తెలిపారు.




చిలక జ్యోతిష్యుల గుడిసెలు..

జాతకం మారిపోయింది

దరి చేరని ప్రభుత్వాల వాగ్దానాలు..

ప్రభుత్వాలు మారుతున్నా వీరి బతుకులు మారడం లేదు. అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని, పక్కా ఇళ్లు కట్టిస్తాం, అన్ని సౌకర్యాలు కల్పిస్తామంటూ ప్రజాప్రతినిధులు చేస్తున్న వాగ్దానాలన్నీ నీటిమీద రాతలుగా మారుతున్నాయని వారు వాపోతున్నారు. 1993లో కేవలం 17 మందికి మాత్రం ఇళ్ల స్థలాలు ఇచ్చారు. మిగతా వారు చెప్పులరిగేలా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని, ఆసరా పింఛన్లు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అందరి జ్యోతిష్యం చెప్పే వారి జీవితంలో జరిగే మార్పులు మాత్రం పసిగట్టలేకపోయారు. మారుతున్న కాలంలో వారికి అన్నం పెట్టే చిలక ఎగిరిపోయింది. నేటి ఆధునిక యుగంలో చిలక జ్యోతిష్యుల వృత్తికి ప్రజాదరణ కరువై రానురాను వారి జీవనమే ప్రశ్నార్థక మారుతున్న తరుణంలో వారి జీవనస్థితిగతులపై కథనం.



- చిలక జ్యోతిష్యుల జీవనం అగమ్యగోచరం
- ఆన్‌లైన్‌లోనే అన్ని లభ్యంతో జనం అనాసక్తి
- చిలుకను బంధిస్తే జరిమానా..
- చేసేదేమీ లేక భిక్షాటన చేస్తూ జీవనం..
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు

కంది, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : పంజరంలో చిలకను పట్టుకుని, భుజాన సంచి వేలాడదీసుకుని 'చిలక పంచాంగం చెబుతాం.. జ్యోతిష్యం చెబుతాం..' అంటూ ఊరూరా తిరిగే చిలక జ్యోతిష్యుల జీవనం దుర్భరంగా మారింది. పొద్దున్నే బయలుదేరి, రాత్రి ఇంటికి చేరే వీరి బతుకులు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా మారాయి. తమ పూర్వీకుల నుంచి వచ్చిన చిలక పంచాంగానికి నేడు ఆదరణ కరువవడంతో వారు ఉపాధి కోల్పోతున్నారు. పూటగడవడమే కష్టంగా మారడంతో దిక్కుతోచని స్థితిలో కొందరు అంగళ్లలో పాత దుస్తులు విక్రయించడం, కూలీ పనులు చేసుకుంటుంటే, మరి కొందరు భిక్షాటనతో కాలం వెళ్లదీస్తున్నారు.

40 కుటుంబాల పరిస్థితి దయనీయం..

సంగారెడ్డి జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న కంది దగ్గరలోని లక్ష్మీనగర్ కాలనీలో 40 కుటుంబాలు ఉంటున్నాయి. ఆ కుటుంబాలు 45 సంవత్సరాల క్రితం వికారాబాద్ జిల్లాలోని బషీరాబాద్ మండలం ఎక్వా గ్రామం నుంచి ఇక్కడకు వలస వచ్చాయి. స్థానికంగా గుడిసెలు వేసుకుని చుట్టుపక్కల గ్రామాల్లో చిలక జోస్యం చెబుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే నేడు ఆన్‌లైన్‌లోనే రాశిఫలాలు, జాతకాలు, జ్యోతిష్యం లభ్యమవుతుండడంతో జనం చిలక జోస్యంపై ఆసక్తి చూపడం లేదు. దీంతో వారికి ఉపాధి కరువై జీవనం అగమ్యగోచరంగా మారింది.

రూ.25 వేలు జరిమానా

రామచిలకలే ఆధారంగా చేసుకుని బతుకుతున్న తరుణంలో ఫారెస్టు అధికారులు రామచిలకలను బంధించడం నేరమంటూ వాటిని స్వాధీనం చేసుకోవడం, రూ.25 వేలు జరిమానా విధించడం, ఆరు నెలల జైలు శిక్ష విధించడం చేస్తామని హెచ్చరించారు. దీంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా వీరి పరిస్థితి మారింది. ఇక్కడ చిలక జ్యోతిష్యులు దాదాపు 200 మంది ఉంటే అందులో 120 మంది దాకా ఇప్పటికీ తడకలు, టార్పాలిన్లతో కట్టుకున్న గుడిసెల్లోనే ఉంటున్నారు. ఒకే గుడిసెలో ఎనిమిది మంది వరకు జీవనం సాగిస్తున్నారు. అంతేకాకుండా కరెంట్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కూడా లేకుండా దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

ఉపాధి కల్పించాలి..



ఉన్నతాధికారులు ఒక్కసారి వచ్చి మా గుడిసెలను సందర్శించాలి. వానొచ్చినా, ఎండొచ్చినా, చలిపెట్టిన గుడిసెల్లోనే మగ్గాల్సిన పరిస్థితి మాది. మాలో కొందరికి ఇళ్ల స్థలాలు ఉన్నా కూడా ఇల్లు కట్టుకునే స్థోమత లేదు. ప్రభుత్వం కనీసం రేకుల షెడ్లయినా నిర్మించి ఇస్తే మాకు కాస్త ఊరట కలుగుతుంది. రోజువారి కూలీ పనులు కూడా మాకు సరిగా దొరకడం లేదు. ఈ విషయం కూడా అధికారులు దృష్టి సారించి ఉపాధి కల్పిస్తే మాకు మేలు జరుగుతుంది.

-కొండ్రమ్, చిలక జ్యోతిష్యుడు

చతుర్విధ ప్రక్రియతోనే భూగర్భ జలాల పెంపు

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి


గొటిగర్‌పల్లి గ్రామంలో వాటర్‌షెడ్ పనుల వివరాలను తెలుసుకుంటున్న మర్రి శశిధర్‌రెడ్డి బృందం

కోహీర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చతుర్విధ జల ప్రక్రియతోనే భూగర్భ జలాలను పెంచడం సాధ్యమవుతుందని జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మాజీ వైస్ చైర్మన్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని గొటిగర్‌పల్లి గ్రామంలో గతంలో చేపట్టిన వాటర్‌షెడ్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ 2001-2002 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నీటి భద్రతలో భాగంగా నీరు-మీరు కార్యక్రమం ద్వారా రూ.30 లక్షలతో వాటర్‌షెడ్ చేపట్టినట్లు తెలిపారు. అప్పట్లో విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ జలవనరుల నిపుణులు టి.హనుమంతరావు మట్టికట్టలతో చతుర్విధ జల ప్రక్రియ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి గొటిగర్‌పల్లి గ్రామంలో వాటర్‌షెడ్ నిర్మించినట్లు తెలిపారు. అప్పటి నుంచి భూగర్భ జలాలు పెరుగుతున్నాయన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టడం కంటే అతి తక్కువ ఖర్చుతో వాటర్‌షెడ్ పనులను చేపట్టి భూగర్భ జలాలు పెంచవచ్చన్నారు. మన రాష్ట్రంలో కూడా వాటర్‌షెడ్ పనులు చేపట్టాలని ఇటీవల ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. ఆయన వెంట పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి, రామ్ కిషోర్, నరహరి వేణుగోపాలరెడ్డి, అఫ్సర్, గ్రామ మాజీ సర్పంచ్ రాచయ్య గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

తూప్రాన్ డీఈ, ఏడీఈ, ఏఈల బదిలీ


ఏడీఈగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

తూప్రాన్, అక్టోబరు 4: (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ విద్యుత్ డివిజన్ పరిధిలో డీఈ, ఏడీఈ, ఏఈల బదిలీ జరిగాయి. ఈ మేరకు సీఎండీ ఆదేశాలు జారీ చేయగా, పలువురు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. తూప్రాన్ విద్యుత్ డీఈ రాజేందర్‌ను చంపాపేటకు బదిలీ చేయగా, కొండాపూర్ నుంచి గరత్‌మంతరాజ్‌ను తూప్రాన్ డీఈగా నియమించారు. తూప్రాన్ సబ్ డివిజన్ ఏడీఈ రాజమల్లేశంను పటాన్‌చెరు బదిలీ చేయగా, హబ్సీగూడ నుంచి శ్రీనివాస్ ను తూప్రాన్ ఏడీఈగా నియమించారు. డివిజన్ పరిధిలోని వెల్దుర్తి ఏఈ వెంకటేశ్వర్లును తూప్రాన్ ఏఈగా బదిలీ చేయగా, రామాయంపేట ఏఈ పెంట్యానాయక్‌ను వెల్దుర్తి ఏఈగా నియమించారు. చేగుంట ఏఈగా హైదరాబాద్‌కు చెందిన భరత్‌ను నియమించారు. రామాయంపేట ఏఈని నియమించాల్సి ఉంది. తూప్రాన్ ఏడీఈ శ్రీనివాస్, తూప్రాన్ ఏఈ వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు.

పిల్లల కథల పోటీలలో కొండపాక విద్యార్థి ప్రతిభ


ఎంపికైన హర్షవర్ధన్

కొండపాక, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : మాచిరాజు బాల సాహిత్య పీఠం వారు రెండు తెలుగు రాష్ట్రాలలో గల పిల్లలకు నిర్వహించిన కథల పోటీలలో కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి జి.హర్షవర్ధన్ ప్రోత్సాహ బహుమతికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్ నాయక్ తెలిపాడు. నవంబరు 3న రవీంద్రభారతిలో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో విజేతలకు ప్రకటించిన నగదు బహుమతితో పాటు తెలుగు పిల్లల కథల పుస్తకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తారని పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనపరచి బహుమతికి ఎంపికైన హర్షవర్ధన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన జక్కాపూర్ విద్యార్థిని..


ప్రహర్షి

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): మాచిరాజు బాల సాహిత్య పీఠం హైదరాబాద్ వారు నిర్వహించిన కథల పోటీల్లో నారాయణరావుపేట మండలం జక్కాపూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కారంకంటి ప్రహర్షి రాసిన సాహసం కథ ప్రోత్సాహక బహుమతికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ షౌకత్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కథల పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి 232 కథలు రాగా అందులో 28 మంది విద్యార్థులు రాసిన కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసినట్లు మాచి రాజు బాల సాహిత్య పీఠం నిర్వాహకులు మాచిరాజు కామేశ్వరరావు తెలిపారన్నారు. విజేతలైన విద్యార్థులకు నవంబరు 3న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో సన్మానంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు బాల సాహిత్యానికి చెందిన పుస్తకాలు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా ప్రహర్షినీ, ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు కరుణను ఉపాధ్యాయులు, గ్రామస్థులు, బాల సాహిత్య రచయితలు అభినందించారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు గంగారం విద్యార్థులు


శాకేర,మాధవి

కొండాపూర్, అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్ కుమార్, రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పటన్‌చెరులో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరిచి రిథమిక్ యోగా విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నవంబరు నెల 11వ తేది నుంచి 14 వరకు అస్సాం రాష్ట్రం గౌహతిలో జరుగే జాతీయ యోగా పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలో మంచి ప్రతిభ కనబర్చాలని పలువురు అకాంక్షించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్థులు నర్సిహారెడ్డి, నర్సింహులు, అంజిరెడ్డి, భాస్కర్, రవి, కాంతయ్య శేఖర్ అభినందించారు.

అనుమానాస్పద స్థితిలో పోస్టల్ ఉద్యోగి మృతి

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నీటిలో పడి పోస్టల్ ఉద్యోగి (బ్రాంచ్ పోస్టుమాస్టర్) మృతి చెందిన సంఘటన సోమవారం సిద్దిపేటలో చోటుచేసుకుంది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట సుభాష్ నగర్ కు చెందిన నితిన్‌కుమార్(22) జగదేవ్‌పూర్ మండలం చాట్లపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 13న తన స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ చేయగా తాత గారి ఇంటి వద్ద ఉన్నానని ఇక్కడే ఉంటానని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెతకడం మానేశారు. సోమవారం ఉదయం నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు వెతకగా సిద్దిపేట సమీపంలోని వెలమ ఫంక్షన్ హాల్ వెనకాల గల తిమ్మికుంట వద్ద చెప్పులు కనిపించాయి. అనుమానం వచ్చి అందులో వెతకగా నితిన్ మృతదేహం లభించింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


శివంపేటలో నేలకొరిగిన వరి పంట

భారీ వర్షం..

పుల్‌కల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పుల్కల్ మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటపాటు ఏకధాటిగా కురవడంతో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామైంది. తాడ్దానిపల్లి గ్రామ శివారులో గల టోల్‌ప్లాజా వద్ద ఒక్క సారిగా ద్విచక్ర వాహనాలు నిలిచిపోవడంతో చిన్న పిల్లలు అవస్థలు పడ్డారు. సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, టెక్నాలజీ శాఖ మంత్రి సీ.దామోదర రాజనరసింహ ముఖ్యఅతిథిగా అలయ్ బలయ్ కార్యక్రమం జరుగుతుండగానే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శివంపేట గ్రామంలో వర్షం ధాటికి వరి పంట నేలకొరిగింది. మరో పక్షం రోజుల్లో కోతకు రానున్న ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి నేలకొరగడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు.


ప్రవహిస్తున్న వరద నీరు

తడిసిన ధాన్యం..

కొల్చారం, అక్టోబరు 14 : మండలంలోని పలు గ్రామాలలో సోమవారం భారీ వర్షం కురిసింది. ధాన్యం వర్షానికి తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొల్చారం, అప్పాజీపల్లి, పోతం శెట్టి పల్లి రైతులు ధాన్యాన్ని ఆరబెట్టడంతో సాయంత్రం పూట వర్షం కురవడంతో రైతులు టార్పాలిన్లతో కప్పారు. పొలంలో ఉన్న వరి పంట సైతం నేల కొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పిడుగుపాటుకు యువకుడి మృతి


రవి(ఫైల్)

కల్హేర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : పిడిగుపడి యువకుడి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని బీబిపేట గ్రామానికి చెందిన సంగెపు రవి(25) సోమవారం పశువుల మేపేందుకు తన పొలానికి వెళ్లాడు. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తూ పిడుగు పడటంతో రవి అక్కడిక్కడే మరణించాడు. మృతుడికి భార్య భూమిక, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వం రవి కుటుంబాన్ని ఆదుకోవాలని మండల బీజేపీ అధ్యక్షుడు ఎన్నం అనిల్‌రెడ్డి కోరారు.

బస్సులు కిటకిట..

స్పెషల్ బాదుడుతో బావురు!


సంగారెడ్డి కొత్త బస్టాండ్‌లో సీటు కోసం ఎగబడుతున్న ప్రయాణికులు

సంగారెడ్డి అర్బన్/మెదక్ అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : దసరా, బతుకమ్మ పండుగల నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సుల పేరుతో ప్రయాణికులపై ఛార్జీల మోత మోగిస్తున్నది. ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నది. ఉదాహరణకు రూ.100 బస్సు ఛార్జీ ఉంటే ప్రత్యేక బస్సుల పేరిట మరో రూ.50 కలుపుకుని రూ.150 ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ విషయం టికెట్ తీసుకున్నాక ప్రయాణికుడికి తెలియడంతో కంగుతింటున్నారు. దీంతో కొందరు ప్రయాణికులు కండక్టర్‌తో వాగ్వివాదం పెట్టుకొంటున్న పరిస్థితి ఉన్నది. ఛార్జీల పెంపుపై ముందస్తుగా ఎలాంటి ప్రకటన చేయకుండానే ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు పెంచి ప్రయాణికుల జేబులకు చిల్లులు వేశారని మండిపడుతున్నారు.

కిక్కిరిసిన బస్టాండ్లు..

బతుకమ్మ, దసరా పండుగలకు సొంతూళ్లకు వచ్చిన వారు ఆది, సోమవారాలు తిరుగుముఖం పట్టడంతో సంగారెడ్డి కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, పోతిరెడ్డిపల్లి చౌరస్తా ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. విద్యాసంస్థలకు దసరా సెలవులు కూడా ముగియడంతో విద్యార్థులు పట్టణాల బాటపట్టారు. పండగల సందర్భంగా 500 స్పెషల్ బస్సులు వేశామని అధికారులు చెబుతున్నా.. అయినా సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు పడ్డారు. బస్టాండుల్లో ప్రయాణికుల రద్దీ తీవ్రంగా ఉండటంతో కొందరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు.

ప్రత్యేక బస్సుల్లోనే ఛార్జీల పెంపు

పండగ రద్దీ నేపథ్యంలో షెడ్యూల్డ్ బస్సులు కాకుండా ప్రత్యేక బస్సులు నడుపుతున్న వాటికే అదనపు వసూలు చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఏదేని రూట్‌లో ప్రయాణికులతో వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు రద్దీ ఉండకపోవడంతో సంస్థ నష్టపోవాల్సి వస్తున్నందున అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం కూడా అదనపు వసూలు ఉంటాయని స్పష్టం చేశానే. కాగా దసరా ప్రయాణికుల రద్దీతో సంస్థకు రోజుకు రీజియన్ వ్యాప్తంగా సుమారు కోటి 30 లక్షల ఆదాయం సమకూరుతున్నదని అధికారులు తెలిపారు.

14 రోజుల్లో రూ.2.50 కోట్ల ఆదాయం

మెదక్ అర్బన్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): బతుకమ్మ, దసరా పండుగలు టీఎస్‌ఆర్టీసీకి ఫుల్ గిరాకీ తెచ్చిపెట్టింది. పండుగకు మెదక్ డిపో నుంచి ప్రధానంగా ఆరు రూట్లల్లో ఆర్టీసీ పల్లెవెలుగు బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్సులు, డీలక్స్ బస్సులను పెద్ద సంఖ్యలో నడిపింది. ఈ నెల 1 నుంచి 13 వరకు రూ.2.50 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

నర్సాపూర్ బస్టాండు వద్ద ధర్నా..

నర్సాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బస్సుల్లో అదనంగా ఛార్జీలు వసులు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నర్సాపూర్ బస్టాండు వద్ద ప్రయాణికులు ధర్నా చేశారు. దసరా ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంపై కూడా అదనంగా డబ్బులు దండుకోవడంపై మండిపడ్డారు. ప్రధాన రోడ్డుపై నిరసనతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



పొగాకు రహిత యువతగా మారుద్దాం



సంగారెడ్డి కోర్టు వద్ద అవగాహన కల్పిస్తున్న పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్

సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పొగాకు రహిత యువతగా మారుద్దామని పొగాకు నియంత్రణ సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సంగారెడ్డిలోని జిల్లా కోర్టు, రాజీవ్‌పార్క్, కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పొగాకు వాడకం, దుష్పరిణామాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పొగాకు దూరంగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో దూమపానం నిషేధించబడిందన్నారు. పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న కార్మికులు

నర్సాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లగా విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేసి వారికి న్యాయం చేయాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆవులరాజిరెడ్డికి సోమవారం కార్మికులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయు డివిజన్ కార్యదర్శి నాగరాజుతో పాటు కార్మికులు రాములు, నాగరాజు, దుర్గేష్, సురేష్ తదితరులు విలేకరులతో మాట్లాడుతూ తమకు రెగ్యులరైజ్ చేస్తామని హామీలు ఇస్తున్నా అమలు కావడం లేదని, ఇప్పటికైనా తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సునీతారెడ్డి, రాజిరెడ్డికి వినతిపత్రం అందచేసినట్లు వారు చెప్పారు.

రేపు నారాయణఖేడ్‌కు మంత్రి దామోదర్ రాక

నారాయణఖేడ్, అక్టోబర్ 14(ఆంధ్రజ్యోతి) నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఈ నెల 16న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించనున్నారని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉదయం 11.30 గంటలకు నిజాంపేటలో నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 2.30గంటలకు వాసర్‌లో రూ.125 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

డీఎస్పీని కలిసిన 'హెల్పింగ్ హ్యాండ్స్' నాయకులు



సంగారెడ్డి రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యను హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీని కలిసిన వారిలో యూత్ నాయకులు అఖిల్, సూర్యకాంత్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు మేలు

జహీరాబాద్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)పథకం నిరుపేదలకు ప్రయోజనకరంగా ఉందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు రూ.5లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీలను అందజేశారు.

● నర్సాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని మాసాయిపేటకు చెందిన ఖాజీపురం కుమార్‌కు వైద్య ఖర్చులకు సంబంధించిన మంజూరైన రూ.49వేల చెక్కును కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అవులరాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌తో కలిసి బాధిత కుటుంబానికి సోమవారం నర్సాపూర్‌లో అందచేశారు.

● నారాయణఖేడ్ అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కల్హేర్ మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన ఎల్లవ్వకు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థికసాయం చెక్కు మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి చెక్కును అందజేశారు.

ఐటీఐలో ప్రవేశాలకు 19 వరకు గడువు

సంగారెడ్డి అర్బన్ అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ ఐటీఐలో కొత్తగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లో ప్రవేశాలకు ఈ నెల 19 వ తేదీ వరకు గడువు పొడిగించినట్టు సంగారెడ్డి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

పేరుకే పిల్లల పార్కు.. పట్టించుకునేవారేరీ?

● నర్సాపూర్‌లో నామమాత్రంగా చిల్డ్రన్ పార్కు
● పంచాయతీ హయాంలో రూ.10లక్షల వ్యయంతో ఏర్పాటు
● బల్దియా, మండలపరిషత్ అధికారులు పట్టించుకోక గాలికి
● అధికారుల తీరుపై స్థానికుల అసంతృప్తి


ప్రహరీ ఉన్నా నిరుపయోగంగా చిల్డ్రన్స్ పార్కు, నిర్వహణ కరువై కనుమరుగైన మొక్కలు

నర్సాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో కనీసం చిన్నపిల్లలు ఆడుకోవడానికి కూడా సరైన స్థలం లేకపోవడమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పేరుకు చిల్డ్రన్స్ పార్కు ఉన్నా పట్టించుకునే వారు లేకపోగా మున్సిపల్, మండల పరిషత్ శాఖలు ఎవరికి వారు నిర్వహణ తమ బాధ్యత కాదంటూ వదిలేయడంతో అది నామమాత్రానికే పరిమితమైంది. దీంతో పట్టణంలోని చిన్నారులతో పాటు పెద్దలు, యువత కూడా కాసేపు ఆహ్లాదం కోసం పట్టణ పరిధిలో సేద తీరడానికి వాకింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయింది.

ప్రశ్నార్థకంగా నిర్వహణ

ఉమ్మడి రాష్ట్రంలో మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో అప్పట్లో ఎంపీ ప్రత్యేక నిధులు రూ.10 లక్షలతో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేశారు. ఈ చిల్డ్రన్స్ పార్కును అప్పట్లో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసే సమయంలో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఈ పార్కు మండల పరిషత్ ప్రాంగణంలో ఉన్నందున నిర్వహణ మండల పరిషత్ చేయాలంటూ అప్పటి పంచాయతీ, ప్రస్తుత మున్సిపల్ వారు పట్టించుకోవడం మానేశారు. అయితే మండల పరిషత్‌వారు ఆ పార్కు నిర్వహణ అసలే నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న తమకు పార్కు నిర్వహణ సాధ్యం కాదని, మున్సిపల్ వారే పట్టించుకోవాలని మండలపరిషత్ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో క్రమంగా పిల్లల ఆట సామగ్రి కనుమరుగైంది. అంతే కాకుండా అందులో నాటిన మొక్కలు కూడా సంరక్షణ లేక పూర్తిగా నశించిపోయాయి.

అన్నివిధాలా అనుకూలం

ప్రస్తుతం చుట్టూ ప్రహరీ ఉండి, అన్నివిధాలా పార్కుకు ఎంతో అనువుగా ఉన్నా కేవలం నిర్వహణ కరువై నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా ఆయా శాఖల్లో ఎవరో ఒకరు ఈ పార్కు నిర్వహణను పట్టించుకుంటే పిల్లలకు ఆడుకోవడానికి, పట్టణవాసులు సేద దీరడానికి ఎంతో అనువుగా ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

దోమడుగులో వ్యక్తి అదృశ్యం


దస్తగిరి

గుమ్మడిదల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని దోమడుగులో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన సోమవారం గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్‌ఐ మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం దోమడుగు గ్రామంలో పెయింటర్ దస్తగిరి(41) ఈ నెల 13న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెదికినా ఫలితం లేకపోయింది. భార్య సహిత బేగం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నిజాంపేట మండలంలో రెండు చోరీలు

నిజాంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలతో పాటు చల్మెడ కమాన్ వద్ద గల ఎంఎన్ దాబాలో చోరీ ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో అదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు టీవీని అపహరించినట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. పాఠశాలకు సెలవులు ఉండడంతో యాజమాన్యం నుంచి ఫిర్యాదు అందలేదు. అలాగే చల్మెడ కమాన్ వద్ద గల ఎంఎన్ దాబాలో సుమారు రూ.10 వేలు నగదు అపహరించినట్లు తెలిపారు. దాబా యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

రేపు మూడు ద్విచక్రవాహనాల వేలం

నర్సాపూర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ ఎక్సైజ్ కేసులలో స్వాధీనం చేసుకున్న మూడు ద్విచక్రవాహనాలను ఈ నెల 16న కార్యాలయం వద్ద వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు. సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ బజాజ్ పల్సర్‌లు 2, బజాజ్ డిస్కవరీ ఒకటి వేలం పాట ద్వారా విక్రయించనున్నట్లు ఆసక్తిగల వారు కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు నిర్ణీత డబ్బు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు.

ఉదారతను చాటుకున్న ఎంపీ కుమారుడు

నారాయణఖేడ్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి గురయిన ఓ వ్యక్తిని ఎంపీ సురేష్‌షెట్కార్ కుమారుడు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్ హుటాహుటిన ఆటోలో ఆసుపత్రికి తరలించి ఉదారతను చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. సోమవారం రాకేష్ షెట్కార్ నారాయణఖేడ్ నుంచి హైదరాబాద్‌కు తన కారులో వెళ్తున్న క్రమంలో మండలంలోని మూడుగుంట్ చౌరస్తా వద్ద నిజాంపేట మండలం బాచేపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి బైక్‌పై నారాయణఖేడ్‌కు వెళ్తూ అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాలలో కొట్టుమిట్టాడుతుండటం గమనించిన రాకేష్‌షెట్కార్ తన వాహనాన్ని ఆపి అతడిని స్వయంగా ఓ ఆటోలో ఎక్కించి ఆసుపత్రికి తరలించాడు.

సహజ పోషకాల సీతాఫలం



ఇటు రుచి.. అటు ఆరోగ్యాన్ని అందించే సీతాఫలాల విక్రయాలు ఊపందుకున్నాయి. సోమవారం సంగారెడ్డి మార్కెట్‌లో విక్రయానికి వచ్చిన సీతాఫలాలతో మార్కెట్ కళకళలాడింది.
- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి

మెదక్‌లో ఎఫ్‌సీఐ గోదాంను ప్రారంభించిన అదనపు కలెక్టర్


మెదక్‌లో సీడబ్ల్యూసీ ఎఫ్‌సీఐ గోదాంను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేసేందుకు సీడబ్ల్యూసీ ఎఫ్‌సీఐ గోదాం అందుబాటులోకి తీసుకువచ్చామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలో సీడబ్ల్యూసీ గోదాంను జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిల్లర్లు ఎఫ్‌సీఐలకు బియ్యం అందజేయడం ప్రతీసారి వారి నుంచి సమస్యలు ఉత్పన్నమవడంతో ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు జిల్లాలో సీడబ్ల్యూసీ గోదాంను ప్రారంభించినట్టు చెప్పారు. జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు, జిల్లాలో మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం రికవరీ కూడా చాలా సులభతరం కావడానికి ఈ గోదాం సౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ ఎఫ్‌సీఐ అధికారులు, మరియు మిల్లర్లు పాల్గొన్నారు.

అటవీ శాఖలో పుష్పరాజ్‌లు

(5వ పేజీ తరువాయి...)

వారు ఇచ్చిన సమాచారంతో ఇక్కడి అధికారులు విచారణ ప్రారంభించారు.

మెదక్ రేంజ్ కార్యాలయం నుంచి..

మెదక్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన సొంత భూమిలోని చింత చెట్లను తొలగించడానికి అనుమతి ఇవ్వాలని డీఎఫ్‌వోకు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అధికారులు అతనికి నాలుగు పర్మిట్లు జారీ చేశారు. ఒక పర్మిట్‌తోనే పని పూర్తి కావడంతో అతను మిగిలిన మూడింటిని (నంబర్లు 085423, 085424, 085425) స్థానిక రేంజ్ అధికారి మనోజ్‌కుమార్‌కు తిరిగి ఇచ్చేశాడు. వాటిని నిబంధనల ప్రకారం రిజిస్టర్‌లో నమోదు చేసి, డీఎఫ్‌వో కార్యాలయంలో భద్రపర్చాలి. కానీ, అవి ధూలే ప్రాంతంలోని సామిల్లులో లభించాయి. వీటితో పాటు సంగారెడ్డి జిల్లా అటవీ శాఖాధికారి శ్రీధర్‌రావు సంతకం ఉన్న మరో 5 పర్మిట్లను కూడా మహారాష్ట్ర విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారు ఈ విషయంపై సంగారెడ్డి డీఎఫ్‌వోను సంజాయిషీ కోరారు. కలప తరలించడానికి జారీ అయిన పర్మిట్లు కూడా పొంతన లేకుండా ఉన్నాయి. మెదక్ జిల్లాకు చెందిన పర్మిట్లతో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలోని ఓ టింబర్ డిపో నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు ఉంది. ఈ నేపథ్యంలో మెదక్ డీఎఫ్‌వో కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సంబంధిత హార్డు కాపీలను స్వాధీనం చేసుకున్నారు. మెదక్ రేంజ్, జహీరాబాద్ రేంజ్ కార్యాలయాల్లో ఆపరేటర్లుగా ఉన్న ఇద్దరు అన్నదమ్ములు కలిసి పర్మిట్లను దొంగిలించి స్మగ్లర్లకు అమ్ముకున్నారని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై విచారణ జరపాలని మెదక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. పర్మిట్ల వ్యవహారంలో నెపం కంప్యూటర్ ఆపరేట్లపై నెట్టి అధికారులు తప్పించుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మూడూ అరుదైన కలప జాతులు


మహారాష్ట్రలోని ధూలేలో పట్టుబడిన అకేషియా, కటేచూ, సంద్ర అరుదైన వృక్ష జాతులని అటవీ అధికారులు చెబుతున్నారు. అకేషియా వృక్షాలు తెలంగాణలోనూ అక్కడక్కడా కనిపిస్తాయన్నారు. ఈ కలపను కాగితం, ఫర్నిచర్ తయారీకి, జంతువుల చర్మాల శుద్ధికి వినియోగిస్తారని చెప్పారు. కటేచూ, సంద్ర వృక్ష జాతులు రాష్ట్రంలో ఎక్కడా కనిపించవన్నారు. కటేచూ నుంచి కిళ్లీలో వాడే కాసు తీస్తారన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


రాపర్తిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

కల్హేర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేష్‌షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాపర్తిలో సోమవారం అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ, ఎమ్మెల్యే, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే అది అంబేద్కర్ పుణ్యమే అని వారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు శ్రవణ్‌కుమార్, శామవ్వ, దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

విజయరామరాజు కుటుంబాన్ని ఆదుకుంటాం: హరీశ్‌రావు


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

పెద్దశంకరంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పెద్దశంకరంపేట మాజీ జడ్పీటీసీ విజయరామరాజు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పెద్దశంకరంపేట మాజీ జడ్పీటీసీ విజయరామరాజు(43) అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ సమాచారమందుకున్న హరీశ్‌రావు మండలంలోని మల్కాపూర్‌లో విజయరామరాజు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబసభ్యులను ఓదార్చారు. మృతుడి పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అంత్యక్రియల్లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ విజయరామరాజు పాడెను మోశారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, శివకుమార్, డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా విజయరామరాజు మరణంతో సోమవారం పెద్దశంకరంపేటలోని వాణిజ్య వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.

యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

చిన్నశంకరంపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఎస్‌ఐ నారాయణగౌడ్ పేర్కొన్నారు. చిన్నశంకరంపేట మండలంలోని భాగిర్తిపల్లిలోని సోమవారం రాత్రి పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలు, నేరాలపై కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. నేరాలు అదుపులో ఉండేందుకు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

శిక్షణ పూర్తి చేసుకున్న మోడల్ పాఠశాల విద్యార్థులు

జిన్నారం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మోడల్ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు వృత్తి విద్య కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్నారు. బొల్లారం మోడల్ పాఠశాలకు చెందిన 14మంది విద్యార్థులు వ్యాపారం, రిటేల్, సూపర్‌మార్కెట్, కిరాణా స్టోర్ తదితర రంగాల్లో ఫీల్డ్ విజిట్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు. విద్యార్థులు వృత్తిలో అవగాహన కోసం శిక్షణ పొందినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి


● మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

మెదక్ అర్బన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పోలీసు ప్రజావాణి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలు ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

ఎమ్మెల్సీ కవిత అభిమాని పాదయాత్ర

గుమ్మడిదల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కవిత పూర్తి ఆయురారోగ్యాలతో జైలు నుంచి త్వరగా బయటకు రావాలని మండలకేంద్రానికి చెందిన యువకుడు ఎండీ యూనిస్ గతంలో మొక్కుకున్నాడు. ఈ మేరకు సోమవారం గుమ్మడిదల సీజీఆర్ క్యాంపు కార్యాలయం నుంచి కొల్లారం దర్గా వరకు పాదయాత్ర చేపట్టాడు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్‌గౌడ్ మండలకేంద్రంలో శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదులో టాప్‌లో నిలవాలి



మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మెదక్ అర్బన్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): బీజేపీ సభ్యత్వ నమోదులో మెదక్ ఒకటో స్థానంలో నిలవాలని, ఇందుకు ప్రతీ కార్యకర్త తనవంతు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన జిల్లా నాయకులతో సమీక్ష నిర్వహించారు. సభ్యత్వ నమోదు తీరును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ బూత్ స్థాయి నుంచి సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా సభ్యత్వ ఇన్‌చార్జి డా. మురళీధర్‌గౌడ్,జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కేజీకేఎస్ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి


కరపత్రం అవిష్కరిస్తున్న కేజీకేఎస్ నాయకులు

సంగారెడ్డి రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) 67వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆశన్నగౌడ్, రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం సభ వార్షికోత్సవ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. సభను ఈ నెల 18న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. సభకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ బీసీ సంక్షేమ శాఖ బూర వెంకటేశం, నూతి శ్రీకాంత్‌గౌడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ బాలలక్ష్మి, బీసీ కమిషన్ సభ్యుడు, కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు వివిధ సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, నాయకులు కృష్ణగౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నవాజ్ రెడ్డి మృతి

మునిపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ సీనియర్ నేత, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన అల్లం నవాజ్‌రెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ సమాచారమందుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మఠం బిక్షపతి, వీరారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ తదితరులు తాటిపల్లి గ్రామానికి చేరుకొని నవాజ్‌రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైతులు అధికారుల సలహాలు పాటించాలి

చిన్నశంకరంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయాధికారుల సలహాలు సూచనలు పాటించి నివారణ మందులను పిచికారి చేయాలని ఏవో ప్రవీణ్ అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన రైతు కొమురయ్య మడూర్ గ్రామ శివారులో తన పొలంలో సన్నరకం వరి సాగు చేశాడు. వరికి దోమపోటు తెగులు సోకడంతో పంట పూర్తిగా చేతికందని పరిస్థితి నెలకొన్నది. దీంతో మనోవేదనకు గురైన రైతు ఆదివారం అర ఎకరం పంటకు నిప్పు పెట్టాడు. ఈ సమాచారం తెలుసుకున్న వ్యవసాయాధికారులు మడూర్ గ్రామానికి వెళ్లి వరి పంటను పరిశీలించి, తెగులు నివారణకు రైతుకు పలు సూచనలు కల్పించారు.



